క్లుప్తంగా

ఎంపీకి వినతి



ఎంపీ నామాకు వినతిపత్రం అందజేస్తున్న జేఏసీ నాయకులు

ఖమ్మం వైద్యవిభాగం: ఎంపీ నామా నాగేశ్వర రావును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ జేఏసీ నాయకులు సోమవారం కలిసిన తమ సమస్యలు వివరించారు. 142 జీఓ రద్దు గురించి, దానికి వల్ల జరుగుతున్న అన్యాయాన్ని వివరించి వినతిపత్రం అందజేశారు. డైరెక్టర్ ఆఫ్ హెల్త్ గడల శ్రీనివాసరావుతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కారానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎంపీ నామా నాగేశ్వరరావు స్పందించి సహకరిస్తానని హామీ ఇచ్చినట్లు ఖమ్మం జిల్లా జేఏసీ నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బాస్కర్, కృష్ణారావు, వేణుగోపాల్, రాధాకృష్ణ, రమణ, ఏడుకొండలు, విజయ, సరోజ ఉన్నారు.

మానవాళికి మార్గదర్శి ప్రవక్త



సంచికను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం మామిళ్లగూడెం: మహ్మద్ ప్రవక్త మానవాళికి మార్గదర్శి అని జమాతే ఇస్లామిహింద్ జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా అన్నారు. ప్రవక్త జీవిత చరిత్ర విశేషాలపై వెలువడిన గీటురాయి ప్రత్యేక సంచికను సోమవారం సంఘం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆయన జీవితం అన్ని వర్గాల వారికి ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమీ, వన్‌టౌన్ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్, సభ్యులు నిహాల్ అహ్మద్, అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గెలుపే ధ్యేయం



మాట్లాడుతున్న పొంగులేటి ప్రసాద్‌రెడ్డి

ఖమ్మంరూరల్: అందరం ఐక్యంగా ఉండి పాలేరులో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా పని చేయాలని కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తల్లంపాడు, వెంకటగిరి, కొండాపురం, చింతపల్లి, తెల్దారుపల్లిలో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభ్యర్థి ఎవరైనా వారి గెలుపునకు కృషి చేయాలని, ఆదిశగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరసాని శివశంకర్‌రెడ్డి, ముత్యం కృష్ణారావు, తోట వీరభద్రం, భైరు హరినాథబాబు, చావా శివరామకృష్ణ, క్లోం వెంకటరెడ్డి, మెండె వెంకటేష్, తమ్మినేని నవీన్, ఏ.అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	స్కంద
వినోద	పెద్దకాపు-1, స్కంద
సాయిరాం	స్కంద
ఆదిత్య	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి, స్కంద
శ్రీనివాస	చంద్రముఖి 2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	18	బచ్చలికూర	5
వంకాయ	46		20
బెండకాయ	16	పాలకూర	4
పచ్చిమిర్చి	36		20
కాకర	26	చుక్కకూర	4
బోడ కాకర	80		20
బీర	46	తోటకూర	5
దొండ	18		20
పొట్లకాయ	30	గోంగూర	4
చిక్కుడు	86		20
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	36	కొత్తిమీర	1
ఆలుగడ్డ	24		30
చామగడ్డ	40	పుదీన	1
క్యారెట్	40		20
క్యాప్సికం	56	-ఖమ్మం వ్యవసాయం	

మహాత్మాగాంధీకి ఘన నివాళి

జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ మేరకు గాంధీ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యానికి ఆయన చేసిన సేవ కొనియాడారు.

– సాక్షి నెట్‌వర్క్



కూసుమంచి: క్యాంపు కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి



ఖమ్మంలీగల్: జిల్లా కోర్టులో..



ఖమ్మంగాంధీచౌక్: చాంబర్ ఆఫ్ కామర్స్‌లో..



నేలకొండపల్లి: కొత్తకొత్తూరులో..



ఖమ్మంరూరల్: ప్రియదర్శిని కళాశాలలో..



ఖమ్మంవైరారోడ్: నివాళులర్పిస్తున్న తెలంగాణ ఉద్యమకారులు



తిరుమలాయపాలెం: పిండిప్రోలు పాఠశాలలో..



రఘునాథపాలెం: ఎంపీడీఓ కార్యాలయంలో ..



ఖమ్మంక్రైం: కమిషనర్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న పోలీస్ అధికారులు



ఖమ్మంరాపర్తినగర్: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో



ఖమ్మం సహకారనగర్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో...



ఖమ్మంవన్‌టౌన్: నివాళులర్పిస్తున్న నాయకులు

పసుపు బోర్డు.. రైతుల పోరాట విజయమే

ఖమ్మంవ్యవసాయం: రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించటాన్ని స్వాగతిస్తున్నామని జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు నల్లమల వెంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2006 నుంచి రైతాంగంపోరాటం సాగించి పసుపు బోర్డు సాధించగలిగిందన్నారు. రైతుల పోరాట ఫలితంగా పసుపు బోర్డు సాధన జరిగిందని పేర్కొన్నారు.

మార్పు కోరుకుంటున్న ప్రజలు

ఖమ్మంమయూరిసెంటర్: ప్రస్తుతం అధికారంలో కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన వాగ్దానాలు అమలు చేయలేకపోయాయని, వచ్చే ఎన్నికల్లో ఆ పార్టీల ఓటమి ఖాయమని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నియోజకవర్గస్థాయి పార్టీ జనరల్ బాడీ సమావేశం సుందరయ్య భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన బీజేపీ, టీఆర్‌ఎస్ కొన్ని సంక్షేమ పథకాలు ప్రకటించి, ఓటర్లకు డబ్బు పంపిణీ చేసి మళ్లీ అధికారంలోకి రావచ్చని కలలు కంటున్నాయన్నారు. ప్రజలను ప్రలోభాలతో ఎంతో కాలం మభ్యపెట్టలేరన్నారు. వామపక్ష ప్రజాతంత్ర లౌకిక భావాలు కలిగిన ఖమ్మం జిల్లా ప్రజలు మతోన్మాద శక్తులతో మమేకమైన బీఆర్‌ఎస్‌ను, మతోన్మాద పార్టీ అయిన బీజేపీని జిల్లా నుండి తరిమికొట్టడం ఖాయమన్నారు. రాబోయే ఎన్నికల్లో వామపక్షాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు యర్రా శ్రీకాంత్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా, ఎంఏ జబ్బార్, బోడపట్ల సుదర్శన్, శ్రీనివాసరావు, ఎస్‌కేపీఏ మీరా, ఎస్ నవీన్‌రెడ్డి, కార్పొరేటర్ యల్లంపల్లి వెంకట్రావు నాయకులు పాల్గొన్నారు.

వన్యప్రాణి సంరక్షణా వారోత్సవాలు

ఖమ్మం అర్బన్: నగరంలోని వెలుగుమట్ల పార్క్‌లో వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలను నిర్వహించినట్లు డీఎఫ్ఓ సిద్ధార్థ విక్రమ్‌సింగ్ తెలిపారు. ఈసందర్భంగా వివిధ అంశాల్లో విద్యార్థులు పోటీలు నిర్వహించగా... టేకులపల్లి సోషల్ వెల్ఫేర్ విద్యార్థినులు వ్యాసరచన, పెయింటింగ్ పోటీల్లో ప్రతిభ కనబర్చడంతో వారికి బహుమతులు అందించి అభినందించారు. ఎఫ్ఎస్ఓ వేణుమాధవ్, ఎఫ్‌బీఓ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ మైథిలి, వైస్ ప్రిన్సిపాల్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంఅర్బన్: విద్యార్థులను అభినందిస్తున్న అధికారులు

హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే



నిరసన తెలుపుతున్న నాయకులు

నేలకొండపల్లి: మీడియా హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా సహాయ కార్యదర్శి పోలంపల్లి నాగేశ్వరరావు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసి, వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని గాంధీ విగ్రహానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఇంటి నిర్మాణాలపై ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, అక్రిడేటెడ్ జర్నలిస్టులకురైల్వే పాస్‌లను పునరద్ధరించాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగిరెడ్డి, ఎస్.డీ.కర్ల, రేగూరి శ్రావణ్‌కుమార్, వడ్లమూడి వెంకటేశ్వర్లు, పి. శ్రీనివాసరెడ్డి, మల్లేబోయిన ఉపేందర్, మామిడి ప్రవీణ్, మైశా శ్రీనివాసరావు, మారేపల్లి రామదాసు, తేజావత్ గిరి, మల్లేల ఉపేందర్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి పెద్దపీట

నేలకొండపల్లి: మహిళల సంక్షేమానికి బీజేపీ పెద్దపీట వేస్తుందని బీజేపీ మహిళా మోర్చా డివిజన్ నాయకురాలు కందరబోయిన వెంకటరమణ అన్నారు. మండలంలోని కొత్తకొత్తూరు గ్రామంలో మహిళా మోర్చా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.. దేశంలో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చేందుకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టినట్లు తెలిపారు. మోదీకి మహిళలు రుణపడి ఉంటామన్నారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా పని చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నాయకురాలు రమా, భూలక్ష్మి, దుర్గ, మంగమ్మ, జ్యోతి, వెంకటలక్ష్మి, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు సూరేపల్లి జ్ఞానరత్నం, పాగర్తి సుధాకర్, కాళంగి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకోవాలి

ఖమ్మంమయూలరిసెంటర్: భారత రాజ్యాంగాన్ని పూర్తిగా రద్దు చేసి మనుస్మృతిని తిరిగి ప్రవేశపెట్టడానికి బీజేపీ సర్కార్ ప్రయత్నిస్తుందని, రాజ్యాంగ లక్ష్యాలను రక్షించుకుని సామాజిక న్యాయాన్ని సాధించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్‌లు అన్నారు. సోమవారం స్థానిక పాత బస్టాండ్ వద్ద, పంపింగ్‌వెల్ రోడ్డులోని మూడు బొమ్మల సెంటర్ వద్ద కేవీపీఎస్ జెండాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆత్మగౌరవం, సమానత్వం, కుల నిర్మూలన అనే లక్ష్యాల సాధన కోసం 1998 అక్టోబర్ 02న కేవీపీఎస్ ఓ చారిత్రక అవసరంగా ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నకిరికంటి చిరంజీవి, బోట్ల సాగర్, పోతురాజు జార్జి, మాగి భద్రయ్య, గొరెముచ్చు శాంతయ్య, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో కేవీపీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సమితి జెండాను రాష్ట్ర కమిటీ సభ్యుడు పాపిట్ల సత్యనారాయణ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్ము శ్రీను, మట్టి దుర్గాప్రసాద్, నాగటి సురేష్, రాము, రాములు, రవి, కొమ్ము రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నేలకొండపల్లి: ఉపాధి హామీ పథకాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోనాయిగూడెం సర్పంచ్ పెంటమళ్ల పుల్లమ్మ సూచించారు. మండలంలోని కోనాయిగూడెంలో ఉపాధి హామీ పథకంపై సోమవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు... పని అడిగిన ప్రతీ కూలీకి వంద రోజుల పని దినాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వీరబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ తిగుళ్ల భాస్కర్, గ్రామ దీపిక పుల్లమ్మ, అంగన్‌వాడీ టీచర్ నాగమణి, ఏఎన్‌యం అబేదా, ఆశా కార్యకర్త చెరుకుపల్లి బేబి, మేకల అర్జున్ పాల్గొన్నారు.

'భోజన' కార్మికుల పెండింగ్ బిల్లులు చెల్లించాలి

తిరుమలాయపాలెం: మధ్యాహ్న భోజన వర్కర్ల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని కోరుతూ సోమవారం మధ్యాహ్న భోజన వర్కర్లు మోకాళ్లపై నిలబడి దండం పెడుతూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు వీరన్న మాట్లాడుతూ.. చాలీ చాలని వేతనాలతో కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గొడుగు ముత్తమ్మ, పద్మ, ఉప్పమ్మ, జ్యోతి, పుష్పవతి, మంగమ్మ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోకాళ్లపై నిలబడి ఆందోళన చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

పేదల సొంతింటి కల సాకారం చేస్తున్నాం..

- రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- జీఓ 58, 59, గృహలక్ష్మి పత్రాలు పంపిణీ

ఖమ్మంమయూరిసెంటర్: అర్హులైన ప్రతీ నిరుపేదకు సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గృహలక్ష్మి పథకం క్రింద రూ.3 లక్షలు ఆర్థిక సాయం అందచేయాలని నిర్ణయించారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. ఖమ్మంలోని భక్తరామదాసు కళాక్షేత్రంలో జీఓ 58, 59 ద్వారా 91 మందికి స్థలపత్రాలు, 119 మందికి గృహలక్ష్మి మంజూరు పత్రాలను మంత్రి పువ్వాడ సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకున్న వారికి హక్కు కల్పించడమే కాక, ఇంటి స్థలం ఉన్న పేదలకు గృహలక్ష్మి ద్వారా రూ.3లక్షలు ఇవ్వనున్నామని తెలిపారు. ఈకార్యక్రమంలో మేయర్ నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం అర్బన్/రఘునాథపాలెం: ఖమ్మం 15వ డివిజన్‌లో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపన చేయడమే కాక పూర్తయిన పనులను ప్రారంభించారు. ఈమేరకు అల్లీపురంలో రూ.9.89కోట్లతో నిర్మించిన 168డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాన్ని ప్రారంభించడంతో పాటు రఘునాథపాలెం మండల కేంద్రంలో రూ.1.06 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను కూడా ప్రారంభించి మాట్లాడారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి సారించామని తెలిపారు. కాగా, గ్యారంటీల పేరిట వస్తున్న కాంగ్రెస్ నాయకులు.. తొలుత వారు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆయా పథకాలను అమలుచేయాలని సూచించారు. ఈకార్యక్రమాల్లో కలెక్టర్ గౌతమ్, మేయర్ నీరజ, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్లు రావూరి కరుణ సైదుబాబు, పగడాల శ్రీవిద్య, సర్పంచ్ గుడిపుడి శారదా రామారావు, ఎంపీపీ భుక్యా గౌరి, జెడ్పీటీసీ ప్రియాంక, సొసైటీ చైర్మన్ తాతా రఘు, మండల ప్రత్యేక అధికారి విజయకుమారితో పాటు కుందేసాహెబ్, మద్దినేని వెంకటరమణ, వీరు నాయక్, గుత్తా రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే, ఖమ్మం శ్రీనగర్‌కాలనీలోని రోడ్డు నంబర్ 13లో టీవీఎస్.ప్రభాకర్ ఆధ్వర్యాన జరిగిన ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి పువ్వాడ మాట్లాడారు. విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ కొత్తపల్లి నీరజతో పాటు గరికపాటి వెంకటేశ్వరరావు, వల్లభనేని రామారావు, డాక్టర్ జానకీరామయ్య, ఏపూరి ఉష, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం మయూరిసెంటర్ : దివ్యాంగురాలికి పట్టా అందజేస్తున్న మంత్రి పువ్వాడ అజయ్



ఖమ్మం అర్బన్ : డబుల్ బెడ్‌రూం సముదాయాన్ని ప్రారంభించిన మంత్రి అజయ్, పక్కన కలెక్టర్ గౌతమ్ తదితరులు

పుల్లంరాజుకు అవార్డు



పుల్లంరాజును సన్మానిస్తున్న నిర్వాహకులు

ఖమ్మం అర్బన్: అఖిల భారతీయ అయ్యప్ప ధర్మప్రచార సభ రాష్ట్ర కార్యదర్శి టీ.వీ.పుల్లంరాజుకు ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ బాధ్యులు అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డు ప్రదానం చేశారు. కేరళలో ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్, కేరళ జర్నలిస్ట్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యాన ఆదివారం నిర్వహించిన సమావేశంలో పుల్లంరాజుకు అవార్డు అందజేసి సన్మానించారు.

మిమిక్రీ కళాకారుడికి డాక్టరేట్



మాట్లాడుతున్న దయాకర స్వామి

ఖమ్మం మామిళ్లగూడెం: మిమిక్రీ కళాకారుడు దయాకర స్వామికి డాక్టరేట్ లభించింది. ఈ మేరకు ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... ఏసియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు తమిళనాడు ప్రభుత్వం నుండి డాక్టరేట్ అవార్డును అందజేసినట్లు తెలిపారు. నేడు కళాకారులకు ప్రోత్సాహం కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. భోగా గిరి, వనం అప్పాజీ, వడ్డే రామారావు తదితరులు పాల్గొన్నారు.

'గృహలక్ష్మి'లో రాజకీయ జోక్యం తగదు

రఘునాథపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకం అమలులో రాజకీయ జోక్యం సరికాదని, అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్.నవీన్ డిమాండ్ చేశారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో అనర్హులకు ఇళ్లు కేటాయించారని ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాలోతు ప్రియాంక, ఎంపీపీ భుక్యా గౌరవి, ఎంపీడీఓ రామకృష్ణలు రీ సర్వే చేసి లబ్ధిదారుల ఎంపికలో అర్హత జాబితాలో చేరుస్తామని హామీనివ్వటంతో ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్. ఇమామ్, వంకాయలపాటి వెంకటేశ్వరరావు, గుగులోతు కుమార్, అబ్దుల్ రహీం, హుస్సేన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ విగ్రహ దిమ్మె ధ్వంసంపై ఆందోళన

తిరుమలాయపాలెం: మండలంలోని కాకరవాయి గ్రామంలో ఇటీవల ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహ దిమ్మెను ధ్వంసం చేయడంపై సోమవారం రజక సంఘం ఆధ్వర్యంలో రజకులు ఆందోళన చేపట్టారు. దీంతో సంఘం నాయకులు కొత్తపల్లి మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దిమ్మె ధ్వంసానికి పాల్పడ్డ ఊడుగుల మధు, ఇందుర్తి మహేష్, నల్లగట్టు కార్తిక్, వేణు, నవీన్, జస్వంత్, నరేష్, కోటయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

అభిషేక పూజలు

ఖమ్మం అర్బన్: నగరంలోని పదో డివిజన్ ఇందిరానగర్ కాలనీలో బాలగణపతి దేవాలయంలో సంకష్టహర చతుర్థి అభిషేకం పూజలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ అధ్యక్షుడు కార్యదర్శి భాజిని వీరయ్య, తిరుపతిరావు, ప్రధాన అర్చకులు గిరి ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్థికసాయం



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి: మండలంలోని ఎర్రగడ్డతండాకు చెందిన భూక్యా మాధవీ ఎన్ఐటీలో సీటు సాధించడంతో ఎమ్మెల్యే ఆమెను సోమవారం అభినందించి రూ.30వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. దీంతోపాటు మండలానికి చెందిన 83 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాణోత్ శ్రీనివాస్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఆత్మా కమిటీ చైర్మన్ రామసహాయం బాలకృష్ణారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు బాణోత్ రాంకుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వేముల వీరయ్య, మాజీ సర్పంచ్ బాణోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా

నేలకొండపల్లి: మండలంలోని కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో సోమవారం ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... నేలకొండపల్లి నుంచి తిరుమలాపురం వైపు వెళ్తున్న ట్రాక్టర్ సబ్‌స్టేషన్ సమీపంలో అదుపుతప్పి మోడును ఢీ కొట్టి బోల్తా పడింది. ఈ మేరకు ట్రాక్టర్‌పై ఉన్న వెంకన్న, మరో బాలుడికు తీవ్ర గాయాలయ్యాయి.



ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు